DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, అక్టోబర్ 08, 2025

# తప్పుడు ప్రచారం చేయడం పద్ధతి కాదు




### కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్రబాబు

**డిడి 9 వార్త ములుగు :** ములుగు జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి సీతక్క పై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు అన్నారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశంలో DD9వార్త పత్రిక లో బరి తెగిస్తున్న ఆంధ్ర మాఫియా అనే శీర్షిక తో వచ్చిన కథనాన్ని ఆయన ఖండించారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆమె కుమారుని అండ తో ఇసుకు క్వారీ లో దోపిడీ జరుగుతుంది అనే కథనం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు.

7 లో




# జెడ్పీ పీఠంపై గురి



- జనరల్ స్థానాలు దుమ్ముగూడెం, గుండాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల కన్ను!
- జెడ్పీ చైర్మన్ జనరల్‌కు కేటాయింపుతో పెరిగిన ఉత్కంఠ
- జెడ్పీ చైర్మన్ రేసులో హేమాహేమీలు
- ఉత్కంఠ పెంచిన రిజర్వేషన్లు
- గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు
- భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పొత్తు
- తెరపైకి కొత్త సమీకరణలు

2 లో

స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లా పరిషత్ (జెడ్పీ) చైర్మన్ పీఠం జనరల్‌కు కేటాయించడంతో జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. ఈ నేపథ్యంలో, చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని ఆశిస్తున్న అభ్యర్థులు, సీనియర్ నాయకుల దృష్టి మొత్తం దుమ్ముగూడెం, గుండాల జెడ్పీటీసీ స్థానాలపై పడింది. ఈ రెండు స్థానాలు కూడా జనరల్‌కు కేటాయించడంతో, ఇక్కడ గెలిచిన వారికే జిల్లా చైర్మన్ పీఠం రేసులో ప్రధాన అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామంతో దుమ్ముగూడెం, గుండాల జెడ్పీటీసీ సీట్లు జిల్లా వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న హాట్ టాపిక్‌గా మారాయి.

-భద్రాచలం, (డిడి 9 వార్త)



### స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా

# నిర్వహించాలి

- ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్
  - పెండింగ్ కేసుల వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై సమీక్ష

4 లో

### శోభాయమానంగా

# శబరి స్మృతి యాత్ర

- భద్రాద్రిలో వన నీరాజనం సమర్పించిన గిరిజనులు
- సాంప్రదాయబద్ధంగా సాగిన ప్రదర్శనలో పాల్గొన్న ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఈవో కె.దామోదర్రావు

6 లో

భద్రాచలం, అక్టోబరు 7, (డిడి 9 వార్త) భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శబరి స్మృతి యాత్ర అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో శోభాయమానంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజనులు తమవెంట తెచ్చిన వివిధ రకాల పుష్పాలు, పత్రాలు, ఫలాలతో రామయ్యకు సంప్రదాయబద్ధంగా వన నీరాజనం సమర్పించారు. దీంతో రామాలయ వీధులన్నీ శ్రీరామనామ స్మరణతో పులకించాయి.






# జెడ్పీ పీఠంపై గురి

- జనరల్ స్థానాలు దుమ్ముగూడెం, గుండాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల కన్ను!
- జడ్పీ చైర్మన్ జనరల్‌కు కేటాయింపుతో పెరిగిన ఉత్కంఠ
- జడ్పీ చైర్మన్ రేసులో హేమాహేమీలు..
- ఉత్కంఠ పెంచిన రిజర్వేషన్లు
- గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు
- భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పొత్తు.. తెరపైకి కొత్త సమీకరణలు

**స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లా పరిషత్ (జెడ్పీ) చైర్మన్ పీఠం జనరల్‌కు కేటాయించడంతో జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. ఈ నేపథ్యంలో, చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని ఆశిస్తున్న అభ్యర్థులు, సీనియర్ నాయకుల దృష్టి మొత్తం దుమ్ముగూడెం, గుండాల జెడ్పీటీసీ స్థానాలపై పడింది. ఈ రెండు స్థానాలు కూడా జనరల్‌కు కేటాయించడంతో, ఇక్కడ గెలిచిన వారికే జిల్లా చైర్మన్ పీఠం రేసులో ప్రధాన అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామంతో దుమ్ముగూడెం, గుండాల జెడ్పీటీసీ సీట్లు జిల్లా వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న హాట్ టాపిక్‌గా మారాయి.**

**-భద్రాచలం, (డిడి 9 వార్త)**

## ఏజెన్సీలో 'జనరల్' కేటాయింపుపై ఆదివాసీ సంఘాల ఆగ్రహం

ఎప్పటినుంచో ఏజెన్సీ ప్రాంతంలోని స్థానాలు ఎస్టీ రిజర్వుడుగా ఉండగా, ఈసారి దుమ్ముగూడెం, గుండాలను జనరల్‌కు కేటాయించడంపై ఆదివాసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమ హక్కులను కాలరాస్తున్నారంటూ స్థానిక సంస్థల ఎన్నికల వేళ వారు నిరసన స్వరం పెంచారు. ఎస్టీలకు రిజర్వ్ ఉండాల్సిన స్థానాలను జనరల్‌కు కేటాయించడంపై ఈ సంఘాల ఆందోళన రాజకీయ పార్టీలకు ఒక సవాలుగా మారింది. చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ వ్యూహం... పొత్తులతో బలం జెడ్పీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, ఈ దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల మధ్య పొత్తు కుదిరినట్లు తెలుస్తోంది. దుమ్ముగూడెం మండలం ఈ పొత్తుల కేంద్ర బిందువుగా నిలవగా, ఈ సమీకరణం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందనీ రాజకీయ నాయకుల విశ్లేషిస్తున్నారు.

## రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు

**కాంగ్రెస్:** చైర్మన్ పీఠం రేసులో ఉన్న సీనియర్ నాయకులు తూళ్లూరి బ్రహ్మయ్య పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఓట్ల సమీకరణల ప్రకారం ఆయన మొదట గుండాల వైపు, ఆ తర్వాత దుమ్ముగూడెం వైపు పరిశీలించే అవకాశం ఉంది. టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ సైతం దుమ్ముగూడెం టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. లక్ష్మీపురం మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి.

**సీపీఐ:** కాంగ్రెస్ పొత్తులో భాగంగా దుమ్ముగూడెం సీటు సీపీఐకి దక్కితే, స్థానికుడైన రావులపల్లి రవికుమార్కు అవకాశం ఉండొచ్చు.

బీఆర్ఎస్: దుమ్ముగూడెం నుంచి సాగి శ్రీనివాస రాజును బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఖరారు చేసింది. గుండాల జెడ్పీటీసీ రేసులో తూళ్లూరి బ్రహ్మయ్య కానట్టయితే, ఏలూరి కోటేశ్వరరావు పేరు వినిపిస్తోంది. ఎస్ కే ఖదీర్ సైతం టికెట్ ఆశిస్తున్నారు. పినపాకకు చెందిన భవానీ శంకర్, మోకాళ్ల వీరస్వామి పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి.



## ఇతర రిజర్వుడు స్థానాల్లో పరిస్థితి

చర్ల (బీసీ జనరల్): టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ దాదాపు ఖరారు చేసే అవకాశం ఉంది. ఆయన కాని పక్షంలో బండారు రామకృష్ణ పేరు పరిశీలనలో ఉంది. బీఆర్ఎస్ తరపున ఈర్జి కృష్ణమోహన్ పేరును పరిశీలిస్తున్నారు.

**టేకులపల్లి (జనరల్ మహిళ):** ఇక్కడ పోటీ తీవ్రంగా ఉంది. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మేనకోడలు బండ్ల రజని, ఇల్లెందు ఎమ్మెల్యే సోదరుడి సతీమణి కోరం ఉమ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు గుండాల సుచరిత, ఆకారాపు స్వప్న, భూక్యా చంద్రకళ, భూక్యా గంగ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ ఇక్కడ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది.

**ఆళ్లపల్లి (జనరల్ మహిళ):** కాంగ్రెస్ తరపున బుర్రా వినోద పేరు దాదాపు ఖరారైనట్టు ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ తరపున ఎస్‌ఓ షమీన్, మంజుభార్గవి, కామినేని శ్రీలత పేర్లు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ కూడా అన్ని మండలాల్లో తమ పట్టు కొనసాగేలా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియలో, జెడ్పీ చైర్మన్ పీఠాన్ని నిర్ణయించబోయే దుమ్ముగూడెం, గుండాల జెడ్పీటీసీ స్థానాల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. జడ్పీ చైర్మెన్ పీఠం కోసం కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మక అడుగులు వేస్తుండటం తో రాజకీయ పార్టీలో ఉత్కంఠ నెలకొంది.



# కాంగ్రెస్ బాకీ కార్డు వైఫల్యాలను ప్రజలకు వివరించాలి..

- **స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి...**
- **టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు -**

**మంగపేట, అక్టోబర్ 07(డిడి9వార్త)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని పిలుపునిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఆమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి,బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.... త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసిలు, సర్పంచులు,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కేటీఆర్ కి బహుమతిగా ఇవ్వాలని కోరడం జరిగింది...


# వాజేడులో రోడ్డు ప్రమాదం

- **లారీ ఢీకొని యువకుడికి గాయాలు**

**వాజేడు, అక్టోబర్ 7 (డీడీ9 వార్త)**

వాజేడు మండల పరిధిలోని జగన్నాథపురం వై జంక్షన్ నుండి అరుణాచలపురం మధ్య, (అలుగొర్రె) వంతెన సమీపంలో ఈరోజు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన లారీ ఒక మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని వెంకటాపురం మండలం, యోగితనగర్‌కు చెందిన సాంబయ్యగా గుర్తించారు. ప్రమాద తీవ్రతకు సాంబయ్యకు గాయాలు కావడంతో, వెంటనే అప్రమత్తమైన స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై వాజేడు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ రోడ్డు మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






# ఘనంగా కొమరంభీం 85వ వర్ధంతి...

**అక్టోబర్ 7. డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురంలో మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం అయిన కొమరం భీ0 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి పెద్దలు అయినటువంటి పాయం నాగేశ్వరరావు, పశువుల సూర్యనారాయణ, కొమరం భీమ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం T.B.A.S రాష్ట్ర అధ్యక్షులు పూనేమ్ రామ్ చందర్ రావు మాట్లాడుతూ..ఆదివాసుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన ..జల్ ,జంగిల్ ,జమీన్ నినాద సృష్టికర్త అయిన కొమరం భీం బాటలో నడవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్లు రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని .. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం ఆదివాసి ఐక్యవేదిక సంఘాల ఆధ్వర్యంలో జరిగినది.. ఆదివాస సంఘం నాయకులు పర్షిక సతీష్, చింతా సోమరాజు, చింత సమ్మయ్య, కుంచటిచిరంజీవి మాట్లాడుతూ... ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కుంజా మహేష్, కనితి వెంకటకృష్ణ తురుష కృష్ణబాబు, తాటి రాంబాబు, ఉండం రామచంద్ర ప్రసాద్, సురిటీ దీపక్, తాటి నాగరాజు ,గట్టుపల్లి సంజయ్.. మహిళా నాయకురాలు ఇర్పా లక్ష్మి, సొర్లం నరసమ్మ అట్టం అంజలి కుమారి.. భారీ సంఖ్యలో ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.





# కొమరం భీమ్ 85 వ వర్ధంతి వేడుకలు

**చర్ల, అక్టోబర్ 07(డిడి 9 వార్త)**

ఘనంగా కొమరం బీమ్ 85 వ వర్ధంతి వేడుకలు జరిపిన చర్ల ఆదివాసీ జేఏసీ

చర్ల మండల కేంద్రంలో ఈ రోజు కొమరం భీమ్ వర్ధంతి వేడుకలను చర్ల మండల ఆదివాసీ జేఏసీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ మాట్లాడుతూ కొమరం భీమ్ చేసిన నినాదాన్ని గుర్తు చేస్తూ "జల్, జంగల్, జమీన్"(నీరు, అడవి, భూమి) నినాదంతో మనమంతా ముందుకు సాగాలని అలాగే ఆదివాసీ ఆరాధ్య దైవంగా కొలిచే కొమరం భీమ్ ని, ఆయన చేసిన త్యాగాన్ని, ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ

యువత ముందుకు సాగాలని కొమరం భీమ్ వల్లనే మన జాతి కి రిజర్వేషన్ లో 5వ షెడ్యూల్ ఏరియా, 1/59, 1/70, పెసా (PESA ) యాక్ట్ 1996 లాంటి చట్టాలు వచ్చాయని గుర్తు చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాయక పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీ పితామహుడు కొమరం భీమ్ అని ఆదివాసీల హక్కులకై పోరాడిన ఉద్యమ నేత అని కొనియాడారు.అలాంటి ఉద్యమనేత మన జాతిలో పుట్టడం మనకు ఎంతో గర్వకారణం అని ప్రతి ఒక్కరు కొమరం భీమ్ ఉద్యమ బాటలో నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు సప్కా నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యమ కెరటం కొమరం భీమ్ అని మా నీళ్లు, మా అడవి, మా భూమి అని బ్రిటిష్, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకం గా ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి అని, ఇప్పుడు మనం ఇలా ఉన్నాం అంటే కొమరం భీమ్ పోరాటం చేయడం వల్లే అని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో చర్ల ఆదివాసీ జేఏసీ నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయన్న, బీరబోయిన శేఖర్, పూనెం వరప్రసాద్, ఇర్ప అంజిబాబు, తాటి వెంకటేశ్వర్లు, తాటి శ్రీను, మడప భరత్ తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

# జస్టిస్ గవాయ్‌పై దాడి




- **రాజ్యాంగంపై దాడిగా పరిగణించాలి – ఏఐఎస్ఎఫ్ తీవ్ర ఖండన**

**అశ్వాపురం, అక్టోబర్ 07 (డిడి9 వార్త )**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై గవాయ్ గారిపై జరిగిన దాడిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడి కేవలం వ్యక్తిపై జరిగిన దాడి కాదని, భారత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, మరియు ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా పరిగణించాలని ఏఐఎస్ఎఫ్ సహాయ జిల్లా కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు.

ఈరోజు అశ్వాపురం మండలంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పవన్ సాయి మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడటం ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన చర్యగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడులు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ప్రమాదకరమైన ధోరణిని సూచిస్తున్నాయని, ఇది న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ముప్పు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును ఈ పరిణామం కలచివేస్తోంది" అని పవన్ సాయి పేర్కొన్నారు. జస్టిస్ గవాయ్ గారు ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, అటువంటి న్యాయమూర్తిపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని శక్తుల కుట్రగా భావించాలని అన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ దారుణమైన చర్యను దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.



# మహా అన్న సంతర్పణ కార్యక్రమం

**చర్ల, అక్టోబర్ 07 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలో ఈరోజు చిన్న ఇంద్రకీలాద్రి గా పిలువబడే శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ముగించుకున్న సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ అమ్మవారి అన్న ప్రసాదాలు స్వీకరించి ఆ దుర్గమ్మ వారి కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ తరుణం లో చిన్న ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణం భక్త జనసంద్రం తో కిటికీటలాడింది. చర్ల మండలంలోని దాతలు నగదు రూపంలో, వస్తు రూపంలో ఇచ్చిన విరాళాల ద్వారా ఈ మహా అన్నదాన కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు వారి సేవ తత్పరత ను చాటుకున్నారు.



# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- **ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి**
- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**
- **కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్:**
- **పెండింగ్ కేసుల వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై సమీక్ష**

**కొత్తగూడెం అక్టోబర్ 07 ( డిడి9 వార్త )**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, సబ్ డివిజన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని, పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించారు. డిఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఎస్పీకి డిఎస్పీ రెహమాన్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని, బాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

**ఎన్నికల భద్రత, నేరాల నియంత్రణపై ఆదేశాలు.**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ అధికారులకు స్పష్టం చేశారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

నేరాల నియంత్రణలో భాగంగా, సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



**సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన ముఖ్యం**

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు బారిన పడకుండా ఉండేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ఎస్పీ తెలిపారు. ప్రజలను చైతన్యపరచడం ద్వారా నేరాలను కొంతవరకు అరికట్టవచ్చని ఆయన అన్నారు. అనంతరం, ఎస్పీ డిఎస్పీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గిరిజన హక్కుల యోధుడు కొమరం భీమ్ సేవలు చిరస్మరణీయం: ఐటీడీఏ పీవో బి రాహుల్ ఐఏఎస్

**భద్రాచలం, అక్టోబరు 7 (డిడి 9 వార్త):**

మన్యంలో నివసించే గిరిజనుల హక్కుల కోసం పోరాడి అమరుడైన మహోన్నత వ్యక్తి కొమరం భీమ్ అని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) బి. రాహుల్ అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పీవో నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, కొమరం భీమ్ గిరిజనుల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.

అలాగే, పట్టణంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కూడా కొమరం భీమ్‌కు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కొత్త మార్కెట్ వద్ద ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి భద్రాద్రి ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు, న్యాయవాది పాయం రవివర్మ మరియు ఇతర నాయకులు పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో తెల్లం రమణయ్య, కొర్సా చినబాబుదొర, ఇర్పా శ్రీనివాస్ వర్మ సహా పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో గిరిజనుల హక్కులను కాపాడిన కొమరం భీమ్ స్ఫూర్తిని కొనసాగించాలని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



# సి.జె.ఐ పై దాడిని ఖండించిన విద్యార్థి సంఘాలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**ఇల్లందు, అక్టోబర్ 7 (డిడి9 వార్త):**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు ఇల్లందులో విద్యార్థి సంఘాలు పి.డి.ఏస్.యు, ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జెకె కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బి.అభిమన్యు, పి.డి.ఏస్.యు జిల్లా కార్యదర్శి డి.ప్రణయ్, జిల్లా అధ్యక్షులు వి.విజయ్, జె.గణేష్ లు చెప్పారు —

“దేశంలో న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాల్సిన చోట, సుప్రీంకోర్టు హాలులోనే జడ్జిపై దాడి జరగడం రాజ్యాంగానికి చేసిన దుర్మార్గ దాడి. మతోన్మాద శక్తులు రాజ్యాంగ స్థానంలో మను ధర్మశాస్త్రాన్ని ప్రతిష్ఠించాలనే ప్రయత్నాలు చేస్తున్న వేళ, ఈ సంఘటనలు ఆ కుట్రలకు దారితీసే సంకేతాలు,” అని వారు పేర్కొన్నారు.

“జస్టిస్ గవాయి పై చెప్పు విసిరి ‘సనాతన ధర్మం కించపరిస్తే సహించము’ అంటూ నినాదాలు చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ దాడిని ఖండించాలి,” అని వారు డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు కిషన్, అరుణ్, ప్రవీణ్, శివ మరియు పి.డి.ఎస్.యు నాయకులు వెంకటేష్, సతీష్, విక్రమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ భద్రాచలంలో న్యాయవాదుల నిరసన

**భద్రాచలం, అక్టోబరు 7 (డిడి 9 వార్త)**




సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ భద్రాచలంలోని కోర్టు ఆవరణలో భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఈ సందర్భంగా దాడిని ఖండిస్తూ, కోర్టు ఆవరణలలో మరియు వాదనల సమయంలో న్యాయవాదులు హుందాగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని, సంయమనం పాటించాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఉద్ఘాటించారు. న్యాయ వ్యవస్థ యొక్క గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ న్యాయవాదిపై ఉందని వారు పేర్కొన్నారు. న్యాయమూర్తులపై జరిగిన ఈ దాడి న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు.

# బలమున్న స్థానాల్లో సీపీఎం పోటీ కలిసి వచ్చే వారితో సర్దుబాట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

**భద్రాచలం, అక్టోబరు 7 డిడి 9 వార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని బలమున్న ప్రతి ఏటా ఖచ్చితంగా పోటీ చేస్తామని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులే ఏజే రమేష్ అన్నారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పని చేసిన ప్రతినిధులు నిస్వార్థంగా ప్రజలకు సేవలందించాలని ఏ ఒక్క అవినీతి మరక లేకుండా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజమైన స్వచ్ఛమైన ప్రజాపాలన అందించేందుకు సీపీఎంతో కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని ముందుకెళ్తుందని అన్నారు.. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్బాబు, సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్



కుమార్, డి. సీతాలక్ష్మి, నాదెండ్ల లీలావతి, నకిరికంటి నాగరాజు, జీవనజ్యోతి, సంద్ర భూపేంద్ర, ఎస్. అజయ్కుమార్ పాల్గొన్నారు.









# శోభాయమానంగా శబరి స్మృతి యాత్ర

- **భద్రాద్రిలో వన నీరాజనం సమర్పించిన గిరిజనులు**
- **సాంప్రదాయబద్ధంగా సాగిన ప్రదర్శనలో పాల్గొన్న ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఈవో కె. దామోదర్రావు**

**భద్రాచలం, అక్టోబరు 7, (డిడి 9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శబరి స్మృతి యాత్ర అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో శోభాయమానంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజనులు తమవెంట తెచ్చిన వివిధ రకాల పుష్పాలు, పత్రాలు, ఫలాలతో రామయ్యకు సంప్రదాయబద్ధంగా వన నీరాజనం సమర్పించారు. దీంతో రామాలయ వీధులన్నీ శ్రీరామనామ స్మరణతో పులకించాయి.

స్మృతి యాత్రలో భాగంగా తొలుత రామ లక్ష్మణులు, శబరి చిత్రపటాలను గిరిజన మహిళలు తమ శిరస్సులపై పట్టుకోగా, సంప్రదాయ మేళతాళాలు, గిరిజన సాంస్కృతిక కోలాటాలు ఆకట్టుకున్నాయి. ఈ సమయంలో భద్రగిరి ప్రదక్షిణ నిర్వహించారు. ప్రదర్శన మార్గంలో రామాలయం సమీపంలోని భక్తరామదాసు, తూము నరసింహదాసు, దమ్మక్క విగ్రహాల వద్ద పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. గిరి ప్రదక్షిణ అగ్నిమాపక కేంద్రం, యు.బి.రోడ్డు, అంబేడ్కర్ సెంటర్, తాతగుడి సెంటర్, రాజవీధి మీదుగా తిరిగి రామాలయాన్ని చేరుకుంది.

అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద గల బలిపీఠంకు శబరి జలాలతో గిరిజన మహిళలు సంప్రదాయబద్ధంగా అభిషేకం జరిపారు. ఆ తర్వాత మేళతాళాల మధ్య పుష్పాలు, ఫలాలు, పత్రాలను తీసుకొని గిరిజన మహిళలు చిత్రకూట మండపంకు చేరుకొని దేవస్థానం అర్చకులకు వాటిని అందజేశారు. అర్చకులు తొలుత విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీరామమంత్ర షడక్షరి పఠిస్తూ, స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో శాస్త్రోక్తంగా పుష్పార్చన జరిపారు. అలాగే ఫలాలను స్వామి వారికి నివేదన చేసి, హారతులతో పూజలు నిర్వహించారు.

చివరగా స్వామివారికి నివేదన చేసి, లడ్డూ ప్రసాదంతో పాటు పూజ చేసిన పుష్పాలను గిరిజనులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ముత్తైదువులకు సారెను ఐటీడీఏ పీవో బి.రాహుల్, దేవస్థానం ఈవో కె.దామోదర్రావు కలిసి అందజేశారు. అనంతరం గిరిజనులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు శ్రావణ్ కుమార్, భవానీరామకృష్ణ, గిరిజన నాయకులు పూనెం కృష్ణ, ముర్ల రమేష్ సహా వైదిక పరిపాలన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







# తప్పుడు ప్రచారం చేయడం పద్ధతి కాదు



- **కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్రబాబు**

**డిడి 9 వార్త ములుగు**

ములుగు జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి సీతక్క పై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు అన్నారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశంలో DD9వార్త పత్రిక లో బరి తెగిస్తున్న ఆంధ్ర మాఫియా అనే శీర్షిక తో వచ్చిన కథనాన్ని ఆయన ఖండించారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆమె కుమారుని అండ తో ఇసుకు క్వారీ లో దోపిడీ జరుగుతుంది అనే కథనం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో పట్టా ల్యాండ్ గాని, గిరిజన సోసైటీ ల నుండి కావొచ్చు 25 నుండి 30 వరకు ఇసుక ర్యాంప్ లు నడిచేవని ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ సర్కార్) ఏర్పాటు జరిగిన తర్వాత కఠిన నిబంధన లతో ఓవర్ లోడ్ కానీ, జిరో దందా లకు చెక్ పెట్టె విధంగా ములుగు జిల్లా లో కేవలం 3 గిరిజన సోసైటీ లు గ్రామ సభ ఆమోదం తో మాత్రమే నిబంధనలతో నడుస్తున్నాయన్నారు. ఈ తరుణం లో వీటికి మంత్రి కి ఎటువంటి సంబంధం లేనప్పటికి వారిపై అసత్య ప్రచారం చేస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు నేపథ్యంలో కావాలనే కుట్ర పూరితం గా చేయడం పద్ధతి కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో...యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, గౌరవాధ్యక్షులు జాంగం భానుచందర్, ఉపాధ్యక్షులు కురసం రమేష్, ప్రధాన కార్యదర్శి బాడిశ ఆదినారాయణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్లికొండ శ్రీ వర్మ, మండల కోఆర్డినేటర్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు.. ఎడ్ల నరేష్,మద్దెల ప్రవీణ్, రాజు, బిల్పటి నరేష్,మూగల చంటి,బంధు రాము, కాస్పా ముకుందాం, lp కిరణ్, మల్యాల నరేష్, మురళి, లొంకా రాజు,రవీందర్, శేషు, బోడ సతీష్,లాలెందర్ మరియు తదితరులు పాల్గొన్నారు...


# గ్రామాల్లో సర్పంచ్ పై చర్చ ఈసారి ఎవరు...?

**కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం: అక్టోబర్ 7( డిడి9 వార్త)**

కన్నాయిగూడెం మండలంలో గల గూరేవుల గ్రామపంచాయతీ నుంచి డిగ్రీ పీజీ చేసిన విద్యావేత్త యువ నాయకుడు వాసంపల్లి రమేష్ సర్పంచ్ ఎలక్షన్ బరిలో ఉంటున్నట్టు అతను వెలవడించారు. గూరేవుల ఎస్సీ జనరల్ కావడంతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నాడని వెలువడించాడు.అన్ని విధాలుగా అర్హుడునని చదువుకున్న వారికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాను అంటున్న యువ నాయకుడు. నన్ను నమ్మి ఓటు వేసిన గ్రామ ప్రజలకు పెన్నంటూ నేనుంటా ఓటు అనే ఆయుధం గ్రామ ప్రజల చేతుల్లో ఉంది అభివృద్ధి చేసేవారిని ఓటు వెయ్యండి.భారతదేశం గ్రామాలలో నివసిస్తున్నది మన దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు గ్రామాభివృద్ధిపైనే మన దేశాభివృద్ధి ఆధారపడి ఉన్నది. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993, ఏప్రిల్ 24 న చట్టం సవరణ అమలులోకి వచ్చినప్పటినుండి నుండి మన దేశంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నాం రాజ్యాంగాన్ని అనుసరించి గ్రామాల్లో గ్రామ పాలన నిర్వహించుకుంటున్నాం.







మండలంలో వివిధ గ్రామాల్లో సర్పంచ్ పై చర్చ మొదలైంది స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వడం తో గ్రామాల్లో అలజడి మొదలైనది ఈ సరెవరు...సర్పంచ్...! గ్రామాల్లో ఏ వాడలో చూసినా ఇదే మాట ఏ రోడ్డు మీద ఇదే ముచ్చట. సర్పంచ్ ఎవరు ఉంటే బాగుంటుంది.గ్రామాన్ని అభివృద్ధి పరిచే నాయకుడెవరు..! ఇప్పుడు వచ్చిన రిజర్వేషన్ బేస్ చేసుకొని ఎవరు సర్పంచ్ బరిలో నిల్చుంటే బాగుంటది అనేది ఏ గ్రామ పంచాయతీ లో ఇదే మాట. సర్పంచ్ అనేవారు గ్రామానికి పెద్ద దిక్కు గ్రామాభివృద్ధి అతని చేతిలో వుంటుంది 5ఏండ్లు పరిపాలనలో ఉంటారు

ఆ ఐదేండ్లు గ్రామ పరిపాలన ఎవరిచేతిలో పెడదాం...ఇప్పుడు ఉన్న తరుణంలో సర్పంచ్ అనగానే నేను అంటే నేను అని లోచించేవారు ఎక్కువ అయ్యారు. గ్రామాభివృద్ధి ఒక వ్యక్తి పై ఆధారపడి ఉంది అనే విషయం గుర్తు తెచ్చుకోవాలి. గ్రామ పంచాయతీ అభివృద్ధి పదం లో నడవాలంటే చదువుకున్న వారు యువత మేల్కొవాలి..చదువుకున్న యువత ఉంటే బాగుంటది.గ్రామ పంచాయతీ నిధులు ఎలా సద్వినియోగ చెయ్యాలో తెలుస్తుంది. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామాభివృద్ధి కి ఖర్చు చేస్తూ ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలపై సమన్వయం తో పనిచేసే యువతరం ముందుండాలి. ఒకరు ముందుకు నెట్టుతేనో ఇంకొకరి అధికార దాహంతోనూ కాదు స్వతగా నేను అభివృద్ధి చేస్తా అని ముందుకు రావాలి. ప్రతి సారి గ్రామ పంచాయతీలో సామాన్య ప్రజలకు ఎదురయ్యే సంఘటనలను ఆలోచేస్తూ పరిగణి లోకి తీసుకొవాలి కొంతమంది స్వప్రయోజనాల కోసం ఒక వ్యక్తిని నిలబెట్టి ఆ వ్యక్తిని ముందుంచి ఎనక ఉండి నడిపించే శక్తులు ఎక్కువయ్యాయి అక్షర జ్ఞానం లేని వాళ్ళు సర్పంచు పదవులకు కూర్చోవడంలో అభివృద్ధిలో మార్పు ఎలా వస్తుంది అనేది క్యూస్షన్ మార్క్ గా మిగిలి పోతుంది. గ్రామాభివృద్ధి గ్రామ సర్పంచ్ చేతిలో పెట్టినప్పుడు అతడు నలుగురికి సహాయం చేస్తూ పదిమంది మంచి కోరే వ్యక్తి అయి ఉండాలి. ఊరిలో ఉన్న చిన్న పెద్దల సమస్య సకాలంలో పరిష్కారం చేసే వారై ఉంటే ఇంకా మంచిది. సమకాలిన నిర్ణయాలు తీసుకోగలడా గ్రామ మీటింగులు పెట్టి సమన్వయం చేయగలడా..! అనేదానిపై చర్చ కొనసాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగమైనా సర్పంచ్ పదవినీ కొంతమంది పక్కదారి పట్టించే ప్రభావితులు ఉన్నారు కొన్ని గ్రామపంచాయతీలో చూస్తున్నాం. సర్పంచ్ ఎన్నికలు పార్టీ ప్రతిపాదికన నిర్వహించబడవు. వ్యక్తి పాలన కంటే చట్ట పాలన శ్రేష్టమైనది ఎందుకంటే చట్టాలకు లోబడి మానుడు వ్యవహరిస్తాడు చట్టాల నుండి వేరు చేస్తే జంతువులతో సమానం గ్రామ సర్పంచ్ పదవి చట్టానికి లోబడి పని చేసే నాయకుని ఎన్నుకుందాం